# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.01

**దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: బియ్యంకార్ శ్రీనివాస్ , సిరిసిల్ల ,**

**విషయము:** తేది: 04.03.2026 రోజున తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ వారు సహకార విద్యుత్ సరఫరా సంఘంలి., సిరిసిల్లలో నిర్వహిస్తున్న "బహిరంగ విచారణ" లో బియ్యంకార్ శ్రీనివాస్ యొక్క వినతులకు సంబంధించిన సమాచారం గురించి.

**సమస్య – సలహా**

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | పై విషయంను పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా ,<br>1) తేది: 21.02.2024 నాడు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ కార్యదర్శి గారు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జీ డిపార్ట్మెంట్, హైదరాబాద్ గారికి Lr.No. TSERC/Secy/Tariff/F.No.E-500730. D.No.139/24, Dt.21.02.2024 TGNPDCL ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదు. కావున ఇట్టి విలీనం గురించి వివరణ ఇవ్వగలరు.<br>2) తేది: 29.04.2025 నాటి REVISED AGGREGATE REVENUE REQUIREMENT EXPECTED REVENUE FROM CHARGES FOR FY 2025-26 FOR THE CO OP ELECTRICITY SUPPLY SOCIETY LTD. SIRCILLA (CESS)వారికి ఇచ్చిన బుక్ లెట్ పేజీ నెంబర్ 43 లోని Appendix Commission Directives అనుసరించి 8వ అంశం ప్రకారం సెస్ సంస్థలో ఇంత వరకు ESCROW ACCOUNT ను ఏర్పాటు చేయలేదు. కావున TGNPDCL. వారి ద్వార సెస్ సంస్థలో వెంటనే ESCROW ACCOUNT ను ఏర్పాటు చేయాలి లేని యెడల TGNPDCL కి చెల్లించే HT BILL ను చెల్లించకుండా సెస్ సంస్థ వారు వారికి ఇష్టం వచ్చినట్లు దుబారా ఖర్చులు చేయడం జరుగుతుంది దీని వలన ఇప్పటి వరకు TGNPDCL కి సెస్ సంస్థ 900 కోట్ల బకాయి పేరుకు పోవడం జరిగింది.<br>కావున మీరు వెంటనే ఇట్టి బహిరంగ విచారణ కార్యక్రమం లో వెంటనే ESCROW ACCOUNT తీయుటకు సెస్ | 1). సంస్థను కొనసాగించటమా? విలీనం చేయటమా? అనునది ప్రభుత్వం యొక్క పాలసీ నిర్ణయం.<br><br>2). సెస్ యొక్క ఏ ఆర్ ఆర్ ఆదేశాల ప్రకారం సెస్ సంస్థ యొక్క విద్యుత్ కొనుగోలు బిల్లు ప్రభుత్వం నుండి రావాల్సిన టారిఫ్ సబ్సిడీ కలుపుకొని TGNPDCL వారు జారీ చేయుదురు. ఇట్టి సబ్సిడీ మొత్తం ప్రతినెల రూ. 31.45 కోట్లు ప్రభుత్వం వారు TGNPDCL కు జమ చేయుదురు, మరియు గృహ జ్యోతి వినియోదారుల టారిఫ్ సబ్సిడీ సగటున నెలకు రూ. 4.50 కోట్లు TGNPDCL వారికి జమ చేయవలసి ఉంటుంది. ఈ రెండిటి మొత్తం రూ.35.95 కోట్లు ప్రతినెల ప్రభుత్వం వారు TGNPDCL కు జమ చేయాల్సి ఉండును. ప్రతినెలా సెస్ సంస్థ యొక్క విద్యుత్ కొనుగోలు వ్యయం సగటున |

| | | |
|---|---|---|
| | మేనేజింగ్ డైరెక్టర్ గారికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాము. | రూ. 41.94 కోట్లు ఈ మొత్తం నుండి ప్రభుత్వం వారు చెల్లించాల్సిన అన్ని సబ్సిడీలు కలుపుకొని రూ. 35.95 కోట్లు పోగ మిగిలిన సెస్ చెల్లించాల్సిన నికర విద్యుత్ కొనుగోలు బిల్లు రూ. 5.99 కోట్లు మాత్రమే. సెస్ కు ప్రతి నెల సగటున 15.88 కోట్లు వినియోదారుల నుండి విద్యుత్ చార్జీలు వసూలు కావడం జరుగుతుంది. ఇట్టి వసూళ్ల నుండి సెస్ వారు TGNPDCL కు ప్రతి నెల రూ. 9 నుండి 10 కోట్లు చెల్లించడం జరుగుతుంది. కావున సెస్ వారు ఇష్టం వచ్చినట్లు దుబార ఖర్చు చేయడం అనునది ఆక్షేపనీయం. |
| | 3). తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారి లేఖ తేదీ:29.09.202 IR.NO. SECY/e NGG/d.nO.-715 నుండి అనుసరించి సెస్ సంస్థలో ఉన్న SSI Unit కి సంబంధించిన పవర్లూంలకు సంబంధించిన 25HP కంటె ఎక్కువ వాడుతున్న బకాయిదారుల నుండి బకాయిలు వసూలు చేయడం లేదు. మరియు ఇట్టి లేఖ పై సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గారు ఇంత వరకు సమాధానం ఇవ్వలేదు. కావున ఇట్టి లేఖ పై వివరణ ఇవ్వాలని కోరుతున్నాము. | 3). ఇట్టి అంశంనకు సంబంధించి గౌరవ కమిషన్ వారికి Lr.No.CESS/MD/AO/AAO/ERC/D.NO.444/2025, Dt:14.10.2025. ద్వారా పూర్తి నివేదిక సమర్పించడం జరిగినది. |
| | 4) గతంలో నేను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారి అనేక సార్లు సెస్ సంస్థ పై ఫిర్యాదులు చేయడం జరిగింది. కాని ఇంత వరకు సెస్ సంస్థ వారు కాని, మీరు కాని ఏలాంటి చర్యలు తీసుకో లేదు. | |
| | 5) సెస్ సంస్థ విద్యుత్ వినియోగదారులకు TGNPDCL మాదిరిగా నాణ్యమైన విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయాలి.<br>సర్వీస్ కన్స్యూమర్ నం. 27501 | 5). సెస్ సంస్థ వారు కూడా TGNPDCL మాదిరిగానే నాణ్యమైన విద్యుత్ మీటర్ ను వినియోగదారులకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. |

24/02/26

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల

# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.01

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: బియ్యంకార్ శ్రీనివాస్ , సిరిసిల్ల ,

విషయము: తేది: 04.03.2026 రోజున తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ వారు సహకార విద్యుత్ సరఫరా సంఘం సిరిసిల్లలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న "బహిరంగ విచారణ"లో బియ్యంకార్ శ్రీనివాస్ యొక్క వినతులకు సంబంధించిన సమాచారం గురించి.

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | తేది: 21.02.2024 నాడు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ సెక్రటరీ గారు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జీ డిపార్మెంట్, హైదరాబాద్ గారికి లేఖ నెంబర్ Lr.No. TSERC Secy /Tariff/ F. No E-500730/D. No. 139/24, Dated: 21.02.2024 ద్వార సెస్ సంస్థను TGNPDCL లో విలీనం చేయాలని లేఖ ఇచ్చినారు. ఇట్టి లేఖలో 9వ అంశం ఆడిట్ విచారణలో అందిన సమాచారం ప్రకారం సెస్ సంస్థ స్టోర్ సెక్షన్ మరియు ఖర్చుల సెక్షన్ కు సంబంధించిన లెక్కలు ఎప్రిల్ 2020 కంటె ముందు ఉన్న రికార్డులు సెస్ సంస్థలో అందుబాటులో లేవని మీరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇట్టి లేఖ ద్వారా తెలియజేసినారు. కాని వాస్తవానికి ఇది తప్పుడు సమాచారం. తేది: 08.06.2023లో 49వ సెస్ మహాసభలో (తేది: 01.04.20218 నుండి 31.03.2022) వరకు సెస్ సంస్థ యొక్క ఆదాయ-వ్యయాలు మరియు ఆస్తులు-అప్పులు మరియు జమ ఖర్చులతో సహకార శాఖ జిల్లా ఆడిట్ అధికారితో ఆడిట్ సర్టిఫికెట్ తీసుకొని, సెస్ మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందినారు. కానీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారికి సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గారు ఎప్రిల్ 2020 కంటె ముందు లెక్కలు అందుబాటులో లేవని ఎందుకు తప్పుడు సమాచారం ఇచ్చినారు. దీని వలన సెస్ సంస్థలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల పై అనుమానం కలుగుతోంది. తేది: 8.1.2026 రోజున తమరికి సమర్పించిన ధరఖాస్తుకు ఇది అనుబంధం. | సెస్ స్టోర్స్ కు సంబంధించిన రికార్డులు 2019 సంవత్సరంలో వచ్చిన వరదల్లో మునిగిపోవడం వల్ల చదవడానికి వీలయ్యే విధంగా లేవని మాత్రమే చెప్పడం జరిగింది. సెస్ సంస్థ ఆర్థిక లావాదేవిల పై ఎలాంటి అనుమానం అవసరం లేదు. సెస్ యొక్క అన్ని ఆర్థిక లావాదేవీలు అకౌంటు పేయి చెక్కు ద్వారా మాత్రమే జరుగుతాయి. |

24/2/26.

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల